RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 244 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ సోమవారం , ఆగష్టు 25, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :244 Rangareddy Editor: Ganji Venkatesh Monday, August 25, 2025 Pages:8 Price: 3/-

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ కన్వీనర్ గా ఉప్పరి విజయ్

మేడిపల్లి,ఆగస్టు 24,పద్మక్రాంతి:



బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మాజి కన్వీనర్ జడిగే సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-26 సంవత్సరానికి నూతన కన్వీనర్ గా ఉప్పరి విజయ్ ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ కమిటీ సభ్యులు గోనె శ్రీనివాస్,సామల పవన్ రెడ్డి,కొత్త కిరణ్ గౌడ్,జనిగే వెంకటేష్ యాదవ్ , సిల్వెరు శంకర్,మాజీ కన్వీనర్ దేవరకొండ వెంకట చారి,బజారు కిరణ్ గౌడ్,గండు హరీష్ యాదవ్,సభ్యులు: చిన్నిగాళ్ళ వినయ్,రాసాల మహేష్,కొల్లపూడి విజయ లక్ష్మీ, సత్యం,కిరణ్, అసర్ల బీరప్ప, సాయి నరేందర్,వికాస్,పద్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## చేతులు జోడించి వేడుకుంటున్నా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి:ఆలేటి లింగయ్య.



గుర్రంపోడు:ఆగస్టు 24(పద్మక్రాంతి ప్రతినిధి)

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి,స్థానిక నాయకులు, అధికారులు నా యందు దయ ఉంచి రెండవ విడతలోనైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గుర్రంపోడు మండల కేంద్రంలోని జంగాల కాలనీకి చెందిన ఆలేటి లింగయ్య ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశాడు. అతడు గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడు అతని భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగాలేదు ఒక వికలాంగుడైన కుమారుడు ఐదుగురు పిల్లలతో కలిసి దీనమైన స్థితిలో ఉంటున్నాడు. కనీసం గుడిసె కూడా లేనటువంటి స్థితిలో పట్టాలు కప్పుకొని చిన్నపాటి వర్షం జల్లుకే ఇల్లంతా బురద మయమై బిక్కుబిక్కుమంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న ఆలేటి లింగయ్య కు అధికారులు,స్థానిక నాయకులు,ఎమ్మెల్యే స్పందించి రెండో విడతలో తప్పకుండా ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని ఆయన చేతులు జోడించి వేడుకుంటున్నాడు.

## సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం: కమతం జగదీశ్ రెడ్డి.



గుర్రంపోడు:ఆగస్టు 24(పద్మక్రాంతి ప్రతినిధి)

సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం వద్దిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన వద్దిరెడ్డి అనసూర్యకు ప్రభుత్వం నుండి మంజూరైన 43,500 రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కును ఆయన అందజేశారు. ఈ పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కూన్రెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల గాంధీనగర్ నూతన అధ్యక్షుడిగా సతేల్లి శంకర్

- నూతన కమిటీ సభ్యులను సన్మానించిన కొత్త రవి గౌడ్






మేడిపల్లి,ఆగస్టు 24,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల గాంధీనగర్ నూతన అధ్యక్షుడిగా సతేల్లి శంకర్,ప్రధాన కార్యదర్శిగా ఇ. లింగయ్య,కోశాధికారిగా జె. ప్రసాద్ రెడ్డిలు ఎన్నికల్లో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కొత్త రవి గౌడ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని కాలనీ అభివృద్ధికి నిరంతరం సమిష్టిగా కృషి చేయాలని కొత్త రవి గౌడ్ తెలిపారు.

# బోడుప్పల్ ఈస్ట్ బృందావన్ కాలనీలో వినాయక మండపం ప్రారంభోత్సవం

- తన కుమారుడు కీ,,శే,,బొమ్మక్ సందేశ్ జ్ఞపకార్థం మండపాన్ని నిర్మించిన బొమ్మక్ శ్రీనివాస్
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, మాజీ కార్పొరేటర్లు

మేడిపల్లి,ఆగస్టు 24,పద్మక్రాంతి:






బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బొమ్మక్ శ్రీనివాస్ సొంత నిధులతో తన కుమారుడు కీ,,శే,,బొమ్మక్ సందేశ్ జ్ఞపకార్థం ఈస్ట్ బృందావన్ కాలనీలో నూతన వినాయక మండపం నిర్మించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మేడ్చల్ జిల్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి,రాసాల వెంకటేష్ యాదవ్,బొమ్మక్ కళ్యాణ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాద్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,డివిజన్ నాయకులు ఈస్ట్ బృందావన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బొమ్మక్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన కుమారుడు బొమ్మక్ సందేశ్ జ్ఞాపకార్థం తొలి అడుగుగా కాలనీవాసులకు గుర్తుండిపోయే విధంగా వినాయక మండపాన్ని నిర్మించామని, భవిష్యత్తులో బొమ్మకు సందేశ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలుపుతూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ముఖ్య అతిథులకు కాంగ్రెస్ నేతలకు బొమ్మక్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పిట్టలగూడెం గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జయంతి ముగింపు వేడుకలు.





గుర్రంపోడు:ఆగస్టు 24(పద్మక్రాంతి ప్రతినిధి)

గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామంలో ఆదివారం శ్రీకృష్ణుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు,ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి,శతాధిక గ్రంథకర్త,ఇందూ జ్ఞాన ధర్మ ప్రదాత,సంచలనాత్మక రచయిత, త్రైత సిద్ధాంత ఆధికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వరులవారి దివ్యమైన ఆశీస్సులతో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని (16/ 8 /2025) నుండి నేటి(24 /8/ 2025) వరకు తెలంగాణ రాష్ట్రము నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో త్రైత సిద్ధాంతము వారి ప్రబోధ సేవా సమితి,ఇందూ జ్ఞాన వేదిక నల్లగొండ శాఖ వారి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. 16వ తేదీ నాడు పూజా కార్యక్రమంతో ఈ వేడుకలు ప్రారంభించబడినవి. గత 8 రోజులుగా ఉదయము, సాయంత్రము శ్రీకృష్ణ భగవాన్ పూజా కార్యక్రమంతో పాటు భగవద్గీత గ్రంథ పఠనము, ఆధ్యాత్మిక సత్సంగములతో వేడుకలు దిగ్విజయంగా నిర్వహించబడ్డాయి. నిన్నటి రాత్రి జ్ఞాన సంబంధమైన పలు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడ్డాయి. ఈనాటి పల్లకి సేవ,ఊరేగింపు కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్లగొండ శాఖ ప్రతినిధులు, హైదరాబాదు శాఖ ప్రతినిధులు, ఉప్పల్ శాఖ ప్రతినిధులు, హబ్సిగూడ గూడ శాఖ ప్రతినిధులు,కోదాడ శాఖ ప్రతినిధులు,బాలానగర్ శాఖ ప్రతినిధులు,షాద్నగర్ శాఖ . ప్రతినిధులు,వేరు వేరు ప్రాంతాల నుంచి వచ్చిన త్రైత సిద్ధాంత భక్తులు పిట్టలగూడెం మరియు చామ్లేడు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిట్టలగూడెం గ్రామ వీధుల గుండా పల్లకి సేవ అత్యంత మనోహరంగా మంగళ వాయిద్యములతో భక్తుల కోలాటంల కోలాహలంతో భక్తుల బుజస్కంధాలపై దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఊరేగుతుండగా ప్రజలు పల్లకి ముందు నీళ్ళు ఆరబోసి కొబ్బరికాయలు అగరవత్తులు హారతి కర్పూరం సమర్పించి స్వామివారి పల్లకిని స్వయంగా భుజాలపై మోసి ఆనందంతో గడిపారు. శ్రీకృష్ణ భగవానుని పల్లకి సేవ మరియు ఊరు ఎరిగింపు అనగా ఊరేగింపు కార్యక్రమం లో పగిడిమర్రి వెంకటేశం,బైరు నరసింహ,కట్ట రవి,గోస కాశయ్య,పుల్కరం సైదులు,బొమ్ము శ్రీను,బుష్పాక శ్రీను, తిరుమలేష్,మేకల శ్రీనివాస్, పోలే శ్రీరాములు,గాదేపాక ఏడుకొండలు పాల్గొన్నారు. ఆద్యంతము భక్తుల ఆనందోత్సవాలతో ప్రజలు ఆనందంతో పాలుపంచుకోవడంతో శ్రీకృష్ణ జయంతి వేడుకలు దిగ్విజయంగా ముగిశాయి.

## మేడిపల్లి ఆర్యవైశ్య సంఘం పదవి స్వీకరణ మహోత్సవం

- ప్రమాణ స్వీకారం చేసిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత

మేడిపల్లి,ఆగస్టు 24,పద్మక్రాంతి:



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం మేడిపల్లి నూతన కమిటీ పదవి స్వీకరణ మహోత్సవ కార్యక్రమం స్థానిక ఎం కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద గుప్తా,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాతా గుప్తా,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొని నూతన కమిటీ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మేడిపల్లి ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా సముద్రాల వెంకటేష్ గుప్తా,ప్రధాన కార్యదర్శిగా ఇరుకుల్ల రాంబాబు,కోశాధికారిగా బజ్జూరు శేఖర్, గౌరవ అధ్యక్షులు,గౌరవ సలహాదారులు, ఉపాధ్యక్షులు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్యులు ఐక్యమత్యంగా ఉంటూ,సంఘం అభివృద్ధికి, పేద ఆర్యవైశ్యుల ఉన్నతికి ఉపయోగపడాలని,ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని పలువురు ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా మేడిపల్లి పరిధిలోని వైశ్యుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకొని నూతన కమిటీ పని చేస్తుందని నూతన అధ్యక్షుడు సముద్రాల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ఇరుకుల రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య ప్రతినిధులు పలువురు రాజకీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.



RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## ఉప్పల వెంకటేష్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు ఉప్పల వెంకటేష్



**పద్మక్రాంతి, ఆగస్టు 24, (కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ నీ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి అని ఆయన అన్నారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, మాజీ ఉప సర్పంచ్ మైబు యాదవ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాకుబ్ పాషా, రమేష్, లక్ష్మణ్, పరశురాములు, ఈదమయ్య,ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

## రమేష్ బాబు ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక



**పద్మక్రాంతి, ఆగస్టు 24, (కల్వకుర్తి ప్రతినిధి ) :**

కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగే శ్రీ దేవి శరన్న నవరాత్రి ఉత్సవా కమిటీ అధ్యక్షులుగా కల్వకుర్తి పట్టణానికి చెందిన గందే రవి , కల్మి చర్ల గోపాల్ ని కమిటీ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో గంధం రమేష్, బిచ్చాని బాలకృష్ణ,కల్వ మనోహర్,ప్రసాద్,తదితరులు ఉన్నారు.

## విద్యాసంస్థల్లో రాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు.

**మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్.**

**పద్మక్రాంతి, ఆగస్టు 24, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



విద్యాసంస్థల్లో రాగింగ్ చేసే విద్యార్థులపై కఠినమైన క్రిమినల్ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో రాగింగ్ ఒక తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. రాగింగ్‌లో పాల్గొనే విద్యార్థులు తక్షణమే కాలేజీ నుండి బహిష్కరణకు గురవుతారన్నారు. క్రిమినల్ కేసులు నమోదైతే విద్య, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలు కోల్పోతారన్నారు. ప్రతి ఉన్నత విద్యాసంస్థలో యాంటీ రాగింగ్ కమిటీలు, స్క్వాడ్లు ఏర్పాటు చేసి కొత్త విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిరంతరంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి భయంలేకుండా ఫిర్యాదు చేయడానికి 24/7 హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు.రాగింగ్ ఘటనలు ఎదురైతే బాధితులు తక్షణమే ప్రిన్సిపాల్, కళాశాల యాజమాన్యం, పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు.

## కల్మలోని పల్లి గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ.

- రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.



**పద్మక్రాంతి, ఆగస్ట్ 24, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

గ్రామ పంచాయతీ భవనాలు లేని పంచాయతీలకు ప్రభుత్వం నూతన భవనాలకు ప్రత్యేక నిధులు కేటాయించిందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచించారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కల్మలోని పల్లి గ్రామంలో నూతనంగా గ్రామ పంచాయతీ భవనానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అమ్రాబాద్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# మార్వాడీలు....తెలంగాణ వ్యాపారులను బతకనివ్వండి



- బోడుప్పల్లో 340వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

**మేడిపల్లి,ఆగస్టు 24,పద్మ క్రాంతి:**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 340వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ రాజస్థాన్,మహారాష్ట్ర, బీహార్ తదితర రాష్ట్రాల నుండి వ్యాపార నిమిత్తం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాపారులను శాసించే స్థాయికి చేరుకోవడం దురదృష్టకరమని, ముఖ్యంగా రాష్ట్రంలోని మహానగరాల నుండి మారుమూల గ్రామాల వరకు మార్వాడీలు విస్తరించారని,వారికి ఉన్న ఆర్థిక వనరులు,ఐకమత్యం,తదితర అంశాలతో తెలంగాణ వ్యాపారులు పోటీ పడలేక తరతరాలుగా ఉన్న కుల వృత్తుల సైతం అంతరించే స్థాయికి చేరాయని, ఇదిలా ఉంటే మార్వాడీల అమ్మే సరుకులు ఎక్కువ శాతం నాణ్యత లోపం, రెండవ తరగతి వస-్తువులను అమ్ముతున్నట్లు చాలా సంఘటనలు నిరూపించాయి,కొన్ని ప్రాంతాలలో పూర్తి కాలనీలు,మార్కెట్లను సైతం మార్వాడీలో ఆక్రమించడం బాధాకరం.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మార్వాడి సోదరులు తెలంగాణలోని వ్యాపారులను కించపరచడం, వారికి నష్టాలు వచ్చే విధంగా చేయకూడదని తెలంగాణ వ్యాపారులను గౌరవప్రదంగా బ్రతికేలా చూడాలని నత్తి మైసయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,చిల్ల అంజయ్య,మైసగళ్ళ బాలయ్య,మైసగళ్ళ నరసింహ, సవరపు బయన్న,సగ్గు నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిద్దాం..

- విఘ్నాలు తొలగాలని ప్రార్థిద్దాం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సత్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్, వివేకానంద డిగ్రీ కళాశాల సెక్రటరీనెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి
- సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

**షాద్ నగర్, 24 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి):**



వివేకానంద డిగ్రీ కళాశాలలో సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ వర్ధన్ రెడ్డి హిందూ సంప్రదాయంలో వినాయక పూజకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందని, ప్రతి శుభకార్యానికి ముందు వినాయక పూజ చేసే ఆచారం మన సాంప్రదాయ మహిమాన్వితం అని అన్నారు. ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందుతుందని, విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం ఉన్నందునే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు కేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నందున, మనమందరం భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని సమాజంలో ఐక్యత, భక్తి, ఆధ్యాత్మికతను పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వివేకానంద విద్యాసంస్థల విద్యార్థులకు, స్థానిక కాలనీవాసులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ విజయకుమార్, సత్యనారాయణ, కరుణాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఎంసాని శ్రీనివాసులు, ప్రకాష్, రవికుమార్ గారు, వంశీకృష్ణ, పేట అశోక్, మల్చలం మురళి గారు, గజ్జల ప్రవీణ్ గారు, క్యామ మహేష్ గారు, సుబ్బు, గుడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన ఎర్ర సూర్యుడు జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి

## వామపక్షాలకు దొరికిన వరం సురవరం సుధాకర్ రెడ్డి



**షాద్ నగర్, 24 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గ ముఖ్య కడలిలో సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు.. శ్రీను మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితం కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమానికి అంకితం అంటూ తాను కార్మికుల, కర్షకుల, పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కులను సాధించడానికి అనేక ఉద్యమ మార్గాలను చూపించినటువంటి మహోన్నతమైనా వ్యక్తి కాంగ్రెస్ సురవరం సుధాకర్ రెడ్డి గారు కొన్ని దశాబ్దాలు సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్రం తో పాటు భారతదేశ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి ఆహర్నిషలు కృషి చేసిన గొప్ప వ్యక్తి సురవరం గారు ఇలాంటి గొప్ప వ్యక్తి ని కోలుపోయాం అంటే కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటు వారి ఆశయ సాధనలో మేము అందరం కంకణ బద్దలై ఉద్యమ పోరాటలు నిర్వహిస్తామని వారు మాట్లాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ షాద్నగర్ నాయకు కోరారు

విద్యార్థి దశ నుంచి పార్టీ త్యాగ యాత్రలో, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించారు. ఎర్ర జెండా పట్ల మీ నిబద్ధత, ధైర్యం, క్రమశిక్షణ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి అన్నారు

మీకున్న ఆలోచనలూ, మార్గదర్శకత్వం ఎప్పటికీ మాతోనే ఉంటాయి అని చెప్పారు ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్దుల జంగయ్య, నర్సింహ రెడ్డి, మండల కార్యదర్శులు గడ్డం గంజయ్య, గోవింద్ నాయక్, లింగం నాయక్, రమేష్ రవి, నర్సింహ, ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు

- భార్యను ముక్కలు,ముక్కలుగా చేసి మూసిలో వేసిన భర్త
- 5 నెలల గర్భవతిని అతి కిరాతకంగా చంపిన నిందితుడు
- నిందితుడు మహేందర్ రెడ్డిని రిమాండ్ కు తరలించిన పోలీసులు
- అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని మీడియాకు తెలిపిన డిసిపి పద్మజ

**మేడిపల్లి,ఆగస్టు 24,పద్మక్రాంతి:**





స్వాతి-మహేందర్ రెడ్డి ఫైల్ ఫోటో

మేడ్చల్ జిల్లాలో జరిగిన ఓ దారుణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను,ఆమె గర్భవతి అని కూడా చూడకుండా దారుణంగా హత్య చేశాడు ఓ కసాయి భర్త.అనంతరం ఆమె మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి మూటగట్టుకుని మూసీ నదిలో పడవేశాడు.ఈ అమానవీయ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### వివరాలు ఇలా ఉన్నాయి..

మేడ్చల్ జిల్లా,మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీనివాస నగర్ కాలనీలో ఈ దారుణం చోటుచేసుకుంది.వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడకు చెందిన సామల మహేందర్ రెడ్డి,అదే గ్రామానికి చెందిన స్వాతి (22) ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు.గతంలో వీరు బోడుప్పల్‌లో కొన్నాళ్లు నివసించారు.మళ్లీ 25 రోజుల క్రితం తిరిగి అదే ప్రాంతానికి వచ్చి ఓ అద్దె ఇంట్లో కాపురం పెట్టారు.స్వాతి ప్రస్తుతం గర్భవతి కాగా,మహేందర్ రెడ్డి రాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.

### అనుమానంతో దారుణం

తాజాగా,భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి.ఈ గొడవలకు కారణం భార్యపై మహేందర్ రెడ్డికి ఉన్న అనుమానమే అని పోలీసులు భావిస్తున్నారు.ఈ ఘర్షణలో మహేందర్ రెడ్డి భార్య స్వాతిని చంపేశాడు.ఆమెను హత్య చేసిన తర్వాత,శరీరాన్ని ముక్కలు ముక్కలుగా చేసి ప్యాక్ చేశాడు.వాటిని మూసీ నదిలో వివిధ ప్రాంతాల్లో పడవేశారు.మహేందర్ రెడ్డి బంధువు ఒకరు ఈ దారుణాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే స్పందించి మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.



నిందితుడు మహేందర్ రెడ్డి

### శరీర భాగాలు కోసం గాలింపు:

పోలీసులు నిందితుడిని విచారించగా,ప్రతాపసింగారం దగ్గర మూసీ ప్రాంతంలో మృతదేహాన్ని పడేశానని మహేందర్ రెడ్డి చెప్పాడు.ప్రస్తుతం పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. స్వాతి మృతదేహంలోని కేవలం ఛాతీ భాగం మాత్రమే లభ్యమైంది.మిగతా భాగాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఈ దారుణం వెనుక కారణాలు, గత 25 రోజుల్లో ఏం జరిగిందనే విషయాలపై పోలీసులు స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

### తల్లిదండ్రుల ఆవేదన


తన కూతురును మహేందర్ రెడ్డి మోసం చేసి తీసుకెళ్లిపోయాడని స్వాతి తల్లి కన్నీరు పెట్టుకున్నారు.డిగ్రీ చదువుతున్న తన కూతురిని ప్రేమ పేరుతో మాయ-మాటలు చెప్పి పెళ్లి చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మహేందర్ రెడ్డి తమ కూతురిని హింసించారని, గతంలో గర్భం వచ్చినప్పుడు అబార్షన్ కూడా చేయించాడని, మళ్లీ గర్భం వచ్చిందని తెలిసినప్పటి నుండి అనుమానంతో తరచుగా గొడవ గొడవ పడుతూ ఆమెను చంపాడని ఆరోపించారు.ఈ కేసులో పూర్తి నిజాలు బయటపడాలని,తమకు న్యాయం జరగాలని స్వాతి తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నారు.



సోమవారం, ఆగష్టు 25, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
( వాస్తవాలు వెలుగులోకి )
తెలుగు దినపత్రిక

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



**పద్మక్రాంతి, ఆగస్టు 24, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు పిఏ జైపాల్ రెడ్డి తండ్రి అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకొని వారి స్వగ్రామం ఉప్పునుంతల మండలంలోని తిరుమలాపూర్ గ్రామ నివాసంలో చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జైపాల్ రెడ్డి వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రజల పక్షపాతి.

## ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి. దత్తు నాయక్.

**మహేశ్వరం, ఆగస్టు 24 (పద్మక్రాంతి ప్రతినిధి):**

సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంటు సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అంతిమయాత్రలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. దత్తు నాయక్ పాల్గొని వారి భౌతిక గాయానికి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాంతం ప్రజల కోసం, కార్మికుల కోసం, బడుగు జీవుల హక్కుల కోసం ముందుండి పోరాడిన త్యాగధనుడని కొనియాడారు. వామపక్ష పార్టీలను ఐక్యం చేసి విద్యుత్తు ఉద్యమాన్ని నడిపించిన ముఖ్య నాయకుడని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రజావాణిగా నిలబడ్డారన్నారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష ఐడియాలజీలో ప్రయాణం చేసి చివరి వరకు అదే ప్రయాణంలో నడిచారని గుర్తు చేశారు. చివరికి వారి నేత్రాలను ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ లో దానం చేసి భౌతికయానికి కూడా వైద్య విద్యార్థులకు దానం ఇచ్చినటువంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుడని తెలిపారు. ఇలాంటి త్యాగం కేవలం కమ్యూనిస్టులకే చెందుతాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు మండల




కార్యదర్శి కొమగల రాజు, బ్రహ్మాచారి, దేవేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను సన్మానించిన

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

**వికారాబాద్,ఆగస్టు 24 (పద్మక్రాంతి ప్రతినిధి):**



ఢిల్లీ అసెంబ్లీ భవనంలో రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హాజరయ్యారు. దీంతో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆయనను సన్మానించారు.

# ఘట్టుపల్లిలో కార్యకర్త అంతిమయాత్రలో సబితా ఇంద్రారెడ్డి.





**మహేశ్వరం, ఆగస్టు 24 (పద్మక్రాంతి ప్రతినిధి):** మహేశ్వరం మండలం పరిధిలోని గట్టుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ బొల్లెపాక రవీందర్ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన గట్టుపల్లి గ్రామం చేరుకొని రవీందర్ పార్థీవ దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రవీందర్ లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని, పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారితో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సంతాప సభలో ఎమ్మెల్యే...






**పద్మక్రాంతి, ఆగస్టు 24, (కల్వకుర్తి ప్రతినిధి):**

వంగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ షరీఫ్ ఖాన్, గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించినందున అతని సంతాప సభ రాయల్ ఫంక్షన్ లో ఆదివారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై 10 నిమిషాల పాటు మౌనం పాటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ షరీఫ్ ఖాన్ అతి చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరమని ఇలాంటి యువ నాయకుడు మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చాలా చురుగ్గా పాల్గొనేవారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి,గ్రంథాలయం చైర్మన్ రవీందర్, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, పి ఎస్ సి చైర్మన్ సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గణేష్ రావు, మాజీ సర్పంచ్ లావణ్య ఎల్ల గౌడ్,యూసఫ్ ఖాన్,సిహెచ్ వెంకటయ్య గౌడ్ మురళి గౌడ్, జనార్ధన్,తదితరులు ఉన్నారు.

# యాదవ నగర్ కాలనీ ఆర్చ్ ముఖ ద్వారం ప్రారంభం

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, ఆగస్టు 24 (పద్మక్రాంతి ప్రతినిధి):**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్ కే పురం డివిజన్ లోని అల్మాపురి క్రాస్ రోడ్ వద్ద శ్రీకృష్ణ ఆలయం ప్రక్కన యాదవ నగర్ కాలనీ ఆర్చ్ ముఖ ద్వారంను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తుక్కుగూడలో రైజ్ డయాగ్నొస్టిక్ కార్డియాక్, ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభం

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.





**మహేశ్వరం, ఆగస్టు 24 (పద్మక్రాంతి ప్రతినిధి):**

ధనార్జనే ధ్యేయంగా కాకుండా సామాజిక స్పృహతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో రైజ్ డయాగ్నొస్టిక్, కార్డియాక్, ఐకేర్ హాస్పిటల్ ను హాస్పిటల్ యాజమాన్యంతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రోగులకు ఆధునీకరణ పరికరాలు కలిగిన మిషన్లు, కంప్యూటరైజ్డ్ తో కూడిన కంటి పరీక్షలు చేయడం మెరుగైన సౌకర్యమని అన్నారు. రైజ్ డయాగ్నొస్టిక్ కార్డియాక్, ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ మాధవ్ కుమార్ మాట్లాడుతూ... తమ హాస్పిటల్లో అన్ని రకాల పరీక్షలు చేయడానికి ఆధునీకరణ యంత్రాలు ఉన్నాయన్నారు. అనుభవం గల డాక్టర్లచే వైద్యం చేస్తామని, రోగులకు మెరుగైన వైద్య పరీక్షలు, సేవలు అందిస్తామని చెపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. హెచ్. మధుసూదన్, డైరెక్టర్ డాక్టర్ కె.విజయశ్రీ , మాజీ కౌన్సిలర్లు రవినాయక్, రెడ్డిగళ్ళ సుమన్, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మయ్య యాదవ్, యు. శ్రీనివాస్, సామెల్ రాజ్, నాసర్ ఖాన్, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకుడు..

**పద్మక్రాంతి, ఆగస్టు 24, (కల్వకుర్తి ప్రతినిధి):**



వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గుంటి వెంకటేష్, కు కల్వకుర్తి లో యాక్సిడెంట్ జరిగింది. విషయం తెలుసుకున్న కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీ మొక్తాల శేఖర్ అందుబాటులో ఉన్న కల్వకుర్తి గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పిస్తూ కుటుంబ సభ్యులకు అత్యవసర నిమిత్తం 10. వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## బాలాపూర్ వినాయక ప్రతిష్టకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం.



**మహేశ్వరం, ఆగస్టు 24 (పద్మక్రాంతి ప్రతినిధి):**

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ భారీ గణనాథుడి ప్రతిష్ట మహెూత్సవానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, జి. రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మని గిరేష్, మున్నా, కొప్పుల రాజు, అరవింద్ గౌడ్, హరిగౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య.



**మహేశ్వరం, ఆగస్టు 24 (పద్మక్రాంతి ప్రతినిధి):**

మహేశ్వరం గ్రామంలోని ఖానాపురం మానెమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 60.000 చెక్కును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య చేత బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, సీనియర్ నాయకులు మునగాపాటి నవీన్, మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దుడ్డు క్రిష్ణ యాదవ్, కర్రోళ్ళ రాజేష్, టి. శ్రీశైలం యాదవ్ , ఏపూరి వెంకటేష్, సంజయ్ తదితరులు ఉన్నారు.